# అమ్మ -వి.కనకదుర్గ

డాక్టర్ హరిధర్ చిరాకుగా ఉన్నాడు. ఈ అడవి ప్రాంతానికి తనువచ్చి పదిహేను రోజులయింది.

ఇక్కడ ఉండడానికి క్వార్టర్స్ లేవు. ఒక రూం అద్దెకు తీసుకున్నాడు. మంచిఇల్లు ఇంకా దొరకలేదు. దానికితోడు విపరీతమైన చలి నరాలను కొరికివేస్తున్నది. ఆదివరకు ఇక్కడ పోస్టింగ్ వచ్చిన ఏ డాక్టరూ ఈ పర్వత ప్రాంతంలోని చలికి భయపడి డ్యూటీలో చేర లేదట. ఒకవేళ చేరినా ఇక్కడి పరిస్థితులు చూసిన తర్వాత పది రోజుల్లోనే వెళ్లిపోయే వారట. హరిధర్‌కు ఇదేఫస్ట్ పోస్టింగ్ కాబట్టి చేసేదిలేక ఊరుకున్నాడు.

ఈ పరిస్థితిలో ఓ మంచి ఇల్లు వెతుక్కొని సెటిల్ అయ్యేది ఎప్పుడు? ఎప్పుడు అనితను తీసుకొచ్చేది? ఇలా ఆలోచిస్తున్నంతలో వాకిట్లో ఓ ఫారిన్‌కారు వచ్చి ఆగింది. పని వాళ్ళందరూ ఆ కారును వేడుకగా చూస్తూ బయటకు పరుగెత్తారు.

రోజుకు రెండుసార్లు మాత్రమే వచ్చే బస్సు. ఎప్పుడో ఓసారి సరకు లారీలు తప్ప ఇంకేదీ వెళ్ళని ఆ రోడ్డులో నిగనిగలాడే కారా?

"గుడ్ మార్నింగ్ డాక్టర్!" లోపలికి వచ్చాడు ఓ విదేశీయుడు.

"యు ఆర్ వెల్ కం" అంటూ ఆహ్వానించాడు హరిధర్.

"డాక్టర్. అయాం మేక్‌డోనాల్డ్, షి ఈజ్ మై వైఫ్ లూసీ. అండ్ హీ ఈజ్ మై సన్ రాబర్ట్."

"అయాం డాక్టర్ హరిధర్. కూర్చోండి. వాట్ కెన్ ఐడూ ఫర్ యూ"?

"డాక్టర్! మేం న్యూయార్క్‌నుండి వచ్చియున్నాం. బిజినెస్ కం ప్లజర్ ట్రిప్. దగ్గరున్న హిల్ రిసార్ట్సుకు వచ్చాం. నా భార్యకు లెక్కప్రకారం రెండు రోజుల్లో డెలివరీ కావాలి. మేము పక్కనున్న టౌనుకు తిరిగి వెళ్లిపోదామనుకుంటే దారిలో ఓ వంతెన విరిగి పడివుంది. రోడ్డు రిపేరు. దగ్గరున్న ఒక్కగానొక్క డాక్టరు మీరేనని విన్నాం. ఆమెకు ఇప్పుడే సన్నగా నొప్పి బయలుదేరిందట. అందుకే మీదగ్గరికి హడావిడిగా వచ్చాం. మీరు ఎలాగో కాన్పుచేస్తారని నమ్ముతున్నాను" అన్నాడు మేక్‌డోనాల్డ్.

"సీ మిస్టర్ మేక్‌డోనాల్డ్! అదేం శ్రమ కాదు. కానీ మీకు ఇక్కడ బస చేసేందుకు వసతి ఉండదు. శుభ్రతకూడా తక్కువే!"

"నో ప్రాబ్లమ్ డాక్టర్"

హరిధర్ నర్సుని పిలిచి మేక్‌డోనాల్డ్ భార్యను పరీక్షించడానికి తగిన ఏర్పాట్లు చెయ్యమని చెప్పేసి. ఆమె ఫస్ట్ డెలివరీ గురించిన వివరాలను అడిగాడు.

ఆమె పల్సు. బి.పి. గర్భసంచి పరిస్థితి కడుపులోని పాప పల్స్ అన్నీ పరీక్షించాడు.

"సిస్టర్! ఆమెన్ను చూచుకోండి. ఆమెకు ప్రసవం నొప్పులు ప్రారంభమయినప్పుడు నన్ను పిలవండి" అని తన గదికి బయలుదేరాడు.

మధ్యాహ్నం- ఆ వూళ్ళోఉన్న ఒక్కగానొక్క హోటల్ "బాలాజీ విలాస్"లో భోజనాన్ని ముగించుకొని తనగదిని చేరుకున్నాడు హరిధర్.

భార్యకు ఉత్తరం రాద్దామని లెటర్‌ప్యాడ్ పెన్ తీసుకుని మంచంమీద కూచున్నాడు.

అనిత ఇక్కడికొస్తుందా? ఆమె ఖచ్చితంగా చెప్పేసింది, అమ్మతమతో ఉంటే తనకు సరిపడదని!

అమ్మ ప్రవర్తన సరిగ్గాలేదట. ఫ్యాషన్‌గా ఉండదట! కల్చర్‌లెస్ అట! అమ్మను తలచుకుంటే జాలేసింది హరిధర్‌కు. మరో పక్క చిరాకు కూడా కల్గింది. ఆమె అనాగరికతను తల్చుకుని!

అమ్మ ఎంతకష్టపడి తనను పెంచింది? ఎన్నో ఇళ్ళలో పనిచేసి. స్కూళ్ళకు మధ్యాహ్నం భోజనానికి కారియర్లు తీసుకెళ్ళి రాత్రుళ్లు పడియాలు. బజ్జీలు అమ్మి ఎలాగో తనను డాక్టర్ను చేసింది. కానీ ఈ ఊరికి బయలుదేరేముందు అనిత స్పష్టంగా చెప్పేసింది- తను తల్లిని ఈ ఊరికి రానిస్తే తాను వచ్చేది లేదని. అప్పటికీ ఎంతగానో చెప్పి చూశాడు. ఆమె లొంగలేదు. చివరకు చేసేది లేక ఎలాగో సమ్మతించాడు. అమ్మను అలాగే రాజమండ్రిలో వదిలేసి నెలకో వందో యాభై పంపిస్తే చాలనుకున్నాడు. అవన్నీ ఇప్పుడు గుర్తుకొచ్చాయి. ఏం రాయాలో అర్ధంకాక స్తబ్దుగా ఉండిపోయాడు.

కొన్ని రోజులుగా అమ్మకూడా కడుపు నొప్పితో బాధపడుతున్నది. ఉత్త పొగాకు, టీ ఆహారంగా తీసుకున్న ఆమె కడుపు ఇప్పుడు పుండయి పోయింది. ఆమెకు మందులు రాసిచ్చి తను ఇక్కడికి రావడం గుర్తుకు వచ్చింది.

ఆలోచిస్తూనే నిద్రలోకి జారుకున్నాడు.

ఎవరో తలుపు కొడుతున్న చప్పుడు విన పడి మేలుకున్నాడు.

హాస్పిటల్ ఆర్డర్‌లీ రామయ్య నిలబడ్డాడు.

"ఏమిటి రామయ్యా?"

"డాక్టర్! సిస్టర్ ఇందిర మిమ్మల్ని వెంటనే రమ్మంది."

ముఖం కడుక్కొని డ్రస్ మార్చుకొని పరుగెత్తాడు. అక్కడ వాకిట్లోనే మేక్‌డోనాల్డ్ అతని కొడుకు నిలబడి ఉండడం చూశాడు. డాక్టర్ని చూసి సిస్టర్ ఇందిర కంగారుగా బయటకొచ్చింది.

"డాక్టర్! ఆమెకు బాగా కంట్రాడిక్షన్స్ ఉంది. లేబర్ రూంలో పడుకోబెట్టాను. కానీ ఈయన ఆమె ప్రసవించడం తన కొడుకూ చూడాలని పట్టుపడుతున్నారు.

విస్తుపోయాడు హరిధర్.

"మేక్‌డోనాల్డ్"

"ఎస్ సర్! ఉదయమే మిమ్మల్ని అడగాల్సింది. నేనూ, నా కొడుకూ ఆమె ప్రసవించడం చూడాలి. ప్రత్యేకించి నా కొడుకు తప్పకుండా చూడాలని అభిప్రాయ పడుతున్నాను. నేను ఆమె మొదటి ప్రసవాన్ని చూసియున్నాను. అయినా నా కొడుకుకు తోడుగా నేనూ ఆమెను చూడాలనిపిస్తుంది."

"అయాం సారీ! మిమ్మల్ని అనుమతించడానికి నాకు ఎలాంటి అభ్యంతరమూ లేదు. కానీ మీ అబ్బాయి తొమ్మిదేళ్ళు నిండని పసివాడు. అతన్ని అనుమతించలేను...."


"ఓ. నో డాక్టర్! అతనినీ మీరు తప్పకుండా అనుమతించి తీరాలి. ఇది నాఅభ్యర్థన! దయచేసి కాదనకండి".

"మిస్టర్ మేక్‌డోనాల్డ్! దయచేసి నా మాటని అర్ధంచేసుకోండి. మీ కొడుకు చాలా చిన్న పిల్లాడు. ఇది చూసి అతని మనసు దెబ్బ తినవచ్చు.

"డాక్టర్, అతడు నా కొడుకు. అతని గురించి మీకంటే నాకు ఎక్కువ శ్రద్ధ ఉంది. పైగా, నాకుగానీ నా భార్యకుగానీ ఇందుకు అభ్యంతరం లేనప్పుడు మీరు సంకోచించా



# పద్మవ్యూహం




ఫ్రాన్సు దేశంలోని రాంబోయిల్డ్ సిటీకి వెళ్ళినవాళ్లు అక్కడి క్రాస్‌రోడ్సు పక్కనున్న సిగ్నల్సు చూసి జుట్టు పీక్కోవాల్సిందే. అరడజను పైగా వివిధరకాల సిగ్నల్సుతోపాటు సిగ్నల్ లైట్లు సూచించిన ప్రకారం కారు తోలుకు పోవాల్సివస్తుంది. ఈ బాధ తప్పించుకోవడానికి అక్కడి ప్రజలు 'క్రాస్‌రోడ్సు'కు వెళ్ళకుండా ప్రక్కనున్న సందులు గొందుల్లోంచి ప్రయాణించి గమ్యస్థానాన్ని చేరుకుంటున్నారట.

ల్సిన అవసరందేనికి?"

హరిధర్ చిరాకుతో "ఓకే! మీరిద్దరూ వచ్చి చూసుకోండి. కానీ దానివల్ల కలిగే పరిణామాలకు నేను బాధ్యుడిని కాను" కసిగా అనేసి లేబర్ రూంలోకి వేగంగా వెళ్ళాడు.

అప్పటికే ప్రసవానికి ఏర్పాట్లు జరిగాయి; ఎపిసియాట్టమి చేసి బిడ్డను తల్లి కడుపు నుండి జాగ్రత్తగా తీశాడు. బిడ్డ నోరు ముక్కు వెంటనే శుభ్రంచేసి బిడ్డ ఊపిరి పీల్చుకోనారంభించి అరచిన తర్వాత అతను తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు.

తల ఎత్తి మేక్‌డోనాల్డ్‌నూ, రాబర్ట్‌నూ చూశాడు- మేక్‌డోనాల్డ్ నవ్వడం- రాబర్ట్ విస్తుపోయి తన తోబుట్టువును చూసుకోవడం కనిపించింది.

అందమైన ఆడపిల్ల.

సిస్టర్ ఇందిర బిడ్డను శుభ్రం చెయ్యడానికి తీసుకెళ్ళింది.

హరిధర్ మేక్‌డోనాల్డ్‌తో "ఓ.కే. మీరు వెళ్ళొచ్చుగా, నేను ఆ ఎపిసియాట్టమి గాయాన్ని కుట్టబోతున్నాను" అన్నారు.

"నో డాక్టర్; రాబర్ట్సు పూర్తిగా చూడనీయండి" అన్నాడు మేక్‌డోనాల్డ్. హరిధర్ గొణుక్కుంటూ ప్లజెండా డెలివరి అయ్యేవరకూ వెయిట్ చేయండి" అన్నాడు.

తర్వాత ఆమె గాయాన్ని కుట్టి, ఆ తతంగం పూర్తిచేశాడు. అప్పటివరకూ అంతా మౌనంగా చూస్తూ నిలబడ్డారు మేక్‌డోనాల్డ్ రాబర్ట్సు ఇద్దరూ.

లూసీ మగతగా పడుకొని వుంది.

"ఆమెకు ఓ ఆంపూల్ మెథర్జిన్ ఐ.వి. ఇవ్వండి" అనేసి చేతుల్ని కడుక్కుని,

"సిస్టర్! తల్లిని శుభ్రం చేసేసి, పల్సు, బి.పి ఇంకోసారిచూసివచ్చి నాకు చెప్పండి" అంటూ బయటకొచ్చాడు హరిధర్.

ఎదురుగా వచ్చి, నిలబడ్డారు మేక్‌డోనాల్డ్ రాబర్ట్. ఇద్దరి ముఖాల్లోనూ సంతోషం. వాళ్లను చూసి ఆశ్చర్యపడ్డారు హరిధర్.

"ఈ పసి వయసులోనే తల్లి ప్రసవాన్ని మీ కొడుకు చూడాలని మీరెందుకు పట్టుబట్టారు?" హరిధర్ అడిగాడు.

"డాక్టర్! అతనికి తనతల్లి విలువ, ప్రత్యేకత అర్థం కావాలి. ఆమె చనిపోయే వరకు అతనికి ఆమెపట్ల కృతజ్ఞతాభావం ఉండాలంటే అతనికి, తల్లి తనను పుట్టించడానికి ఎంత కష్టపడిందో చూపించాలి. అదే నాసిద్ధాంతం!

అదిరిపడ్డాడు హరిధర్. "దానికిదామార్గం!"

"డాక్టర్! నాకు దీనికంటే మంచి మార్గం ఉన్నట్లు తోచలేదు. ఎందుకంటే.... నాభార్య మొదటి కాన్పు చూసిన తర్వాతే నా తల్లి నన్ను పుట్టించడానికి ఎంత బాధపడియుంటుందోని నాకు అర్థమైంది.

ఆమె నుంచి ఎదురు చూసిన ప్రేమని వర్షించాల అన్న జ్ఞానోదయం కలిగింది.

కానీ లాభం లేకపోయింది! ఇది మీకు అర్థంగాకపోవచ్చు డాక్టర్. ఎందుకంటే మీ దేశంలో తల్లిని దేవునితోసమానంగా భావిస్తున్నారు. కన్న తల్లిని చివరివరకూ కాపాడటం ఓ కర్తవ్యంలా మీ దేశవాసుల రక్తంలోనే ఉంది,

మా దేశంలో అలా కాదుగా? రెక్కలు వచ్చాక, గూడునుంచి ఎగిరిపోయే పక్షుల్లాగా, తన కాళ్ళపై నిలబడే పరిస్థితి వచ్చిన వెంటనే కన్నవారిని విడిచి వెళ్ళిపోతున్నాం, తర్వాత వాళ్ళను అతిధిలాగే ట్రీట్ చేస్తాం.

మా దేశంలో పిల్లల ప్రేమకోసం తపించిపోయే తల్లి తండ్రులెక్కువ. అంతెందుకు? నా తల్లి కూడా వృద్ధాప్యంలో ఓ హోం లోనే ఉంటూ తన జీవితాన్ని గడిపింది. ఎన్నోసార్లు మమ్మల్ని తనతో రమ్మని ఆమె ఆహ్వానించిందేగానీ మేము ఆమెను పిలవలేదు.

నా కొడుకు రాబర్ట్ పుట్టింది పారిస్‌లో. అతడు పుట్టింది నేను చూసిన తర్వాతే నా తల్లి విలువ నాకు అర్థమైంది. ఊరికి వెళ్ళిన వెంటనే నా తల్లిని నాతోనే వుంచుకోవాలి అనుకున్నాను కూడ. కానీ మేము అమెరికా వెళ్ళే ముందుగానే ఆవిడ పోయింది అనాధగా".

ఎవరో తన తలమీద కొట్టినట్లు అదిరిపడ్డాడు హరిధర్.

"తల్లిని దేముడిలా భావిస్తున్నారు ఈ దేశంలో" అని ఓ విదేశీయుడు చెబుతున్నాడు తాను ఎంత పని చేయ బోతున్నాడు? అనుకుంటూ సిగ్గు పడ్డాడు.

వాళ్ళు అతనికి ధన్యవాదాలు చెప్పి వెళ్ళిపోయిన తర్వాత-

"తల్లి చివరి శ్వాస వదిలేవరకు తనతోనే, తనింటి దేవతలాగే వుంటుంది. అనిత రాకపోయినా ఫర్వాలేదు, భర్త అన్న హోదాలో రాస్తాడు, ఇష్టంవుంటే వస్తుంది, రాకుండా ఎలా ఉంటుంది? ఆమె కూడా ఈ దేశపు ఆడదేగా?-రేపు ఆమె కూడా ఓ బిడ్డకు తల్లి కావలసినదేగా?

అతడు ఉత్తరం రాయసాగాడు.